తెలంగాణ
# వెన్నెల వాక్కు
జాతీయ దినపత్రిక
TELANGANAVENNELA WAKKU
TGTEL/25/A0871

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక :61 16-09- 2026 బుధవారం పేజీలు: 4 వెల:03/-

తెలంగాణ వెన్నెల వాక్కు జాతీయ దినపత్రిక TELANGANAVENNELA WAKKU TGTEL/25/A0871
విలేకరులు కావలెను
ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ శరవేగంగా
రాజకీయ పరిస్థితులపై వాస్తవ కథనాలు అందిస్తూ అనతి కాలంలోనే
ప్రజాదరణ పొందిన తెలంగాణ వెన్నెల వాక్కు లో రాష్ట్ర వ్యాప్తంగా
స్టాఫర్లు, ఆర్సీ ఇంచార్జీలు, మండల రిపోర్టర్లు కావలెను. అనుభవజ్ఞులకు
ప్రాధాన్యం.. కొత్త వారికి ప్రోత్సాహం
మీరు పని చేయాలనుకుంటున్న కేంద్రాల్లో
ఖాళీల వివరాల కోసం
7386173123 నంబర్‌ను సంప్రదించండి..
డి. యోగేష్ కుమార్, సీఈవో

# అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట!

## - 650 మంది బాలికల ఆశ్రమంలో పురుష వార్డెన్ నియామకం
## - ఇది బాధ్యతారాహిత్యం కాదా?

నిర్మల్ సెప్టెంబర్ తెలంగాణ వెన్నెల వాక్కు

భైంసా పట్టణంలోని గిరిజన, సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో బాలికల భద్రత గాలిలో దీపమైపోతోంది. అధికారుల నిర్లక్ష్యం, బేఖాతరు ధోరణి పరాకాష్టకు చేరిదనడానికి భైంసా పట్టణ పరిధిలోని బాలికల ఆశ్రమ పాఠశాల ఘటనే స్పష్టమైన సాక్ష్యం. ఏకంగా 650 మంది టీనేజ్ బాలికలు వసతి పొందుతున్న వసతి గృహంలో కనీస బాధ్యత, విచక్షణ లేకుండా ఒక పురుష ఉపాధ్యాయుడిని ఇన్‌ఛార్జ్ వార్డెన్‌గా కూర్చోబెట్టడం విద్యాశాఖ అధికారుల దిగజారుడుతనానికి అద్దం పడుతోంది.

ఈ ఆశ్రమ పాఠశాలలో 15 నుంచి 16 సంవత్సరాల వయస్సు కలిగిన వందలాది మంది పెద్ద బాలికలు చదువుకుంటున్నారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో మార్పులు చూసే ఈ వయసులో, వారికి ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా, ఆరోగ్య సమస్యలు ఎదురైనా, తమ వ్యక్తిగత ఇబ్బందులను పంచుకోవడానికి ఒక మహిళా సంరక్షకురాలు ఉండి తీరాలి. కానీ, దానికి ఘోరంగా మంగళం పాడుతూ, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న అనే పురుష ఉపాధ్యాయుడికి వార్డెన్ బాధ్యతలు కట్టబెట్టడం ఏ రకమైన నిబంధనలకు సంకేతం? అసలు బాలికల హాస్టల్ నిర్వహణను ఒక మగవారి చేతుల్లో పెట్టడానికి అధికారులకు మనసెలా ఒప్పిందంటూ స్థానికులు, ప్రజా సంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి.

చిన్నపాటి సమస్య వచ్చినా పురుష వార్డెన్‌ను సమీపించలేక, తమ బాధలను చెప్పుకోలేక ఆ ఆడపిల్లలు పడుతున్న నరకయాతన అధికారులకు కనపడకపోవడం అత్యంత శోచనీయం. భద్రత పేరుతో బడులు నడుపుతున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, బాలికల సంరక్షణను గాలికి వదిలేసి ఇటువంటి వివాదాస్పద, ప్రమాదకరమైన నిర్ణయాలు తీసుకోవడం క్షమించరాని నేరం. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగి ఆ బాలికల జీవితాలు బుగ్గిపాలైతే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు? రేపు ఏ ప్రమాదం జరిగినా ఈ నిర్లక్ష్య అధికారులే బాధ్యత వహిస్తారా అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు.

ఆడపిల్లల మానప్రాణాలతో చెలగాటమాడే ఈ కుంటి నియామకాలను తక్షణమే రద్దు చేయాలి. అధికారుల ఈ బాధ్యతారాహిత్యంపై ఉపాధ్యాయ నిబంధనలు, బాలల హక్కుల సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. తక్షణమే ప్రస్తుతం పనిచేస్తున్న పురుష వార్డెన్ బాధ్యతల నుంచి తప్పించి, ఆయన స్థానంలో బాధ్యతాయుతమైన పూర్తిస్థాయి మహిళా వార్డెన్ (లేడీ వార్డెన్) ను నిమాయించకపోతే, కలెక్టరేట్ ముట్టడికి సైతం వెనుకాడమని, అధికారుల నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేస్తామని తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి తగిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తథ్యం.



# తెలంగాణ అభివృద్ధిలో ఆగా ఖాన్ సంస్థ భాగస్వామ్యం



హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న బహుముఖ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ సంస్థ ద్వారా మరింత భాగస్వామ్యాన్ని, సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని విద్యా, పర్యాటక, వైద్య తదితర కీలక రంగాలలో కలసి ముందుకు సాగుదామని ఆకాంక్షించారు.

భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ సంస్థ అధిపతి, హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ గారు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా తాజ్ ఫలక్‌నుమా భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వారితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆగా ఖాన్ సంస్థపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అత్యంత గౌరవాన్ని ప్రదర్శిస్తూ, ఆగా ఖాన్ కుటుంబానికి భాగ్యనగరంతో దశాబ్దాలుగా ఉన్న విడదీయరాని అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

తెలంగాణలోని చారిత్రక, వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఈ

2

# కాంగ్రెస్‌లో క్రమశిక్షణే పరమావధి

## కొండా సురేఖ బర్తరఫ్ పరిణామంపై స్పందించిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పరిణామాలు, ప్రభుత్వంలో ఇటీవల చోటుచేసుకున్న ముఖ్య పరిణామాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడం పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఎంతో బాధాకరమైన విషయమే అయినప్పటికీ, పార్టీ క్రమశిక్షణను కాపాడటానికి ఆలిండియా కాంగ్రెస్ కమిటీ నిబంధనల ప్రకారం తీసుకున్న అనివార్యమైన చర్యగా ఆయన వివరించారు. క్రమశిక్షణా రాహిత్యాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంతమాత్రం సహించదని, నాయకులు తమ పరిధులను దాటి ప్రవర్తిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు.పార్టీ అధిష్ఠానం పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి, క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన వివరాల ఆధారంగానే కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని నిర్ణయించిందని పీసీసీ అధ్యక్షుడు పేర్కొన్నారు. నాయకులకు ఏవైనా అభిప్రాయభేదాలు లేదా అసంతృప్తులు ఉంటే వాటిని పరిష్కరించుకోవడానికి పార్టీలో అంతర్గత వేదికలు అందుబాటులో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఆ వేదికలపై చర్చించకుండా, బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తూ పార్టీ నియమావళిని ఉల్లంఘించడం తీవ్రమైన పొరపాటవుతుందని అభిప్రాయపడ్డారు.మంత్రివర్గం నుంచి తొలగించినప్పటికీ, కొండా సురేఖ కాంగ్రెస్ కుటుంబంలోనే కొనసాగుతారని ఆశిస్తున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలహీనవర్గాల, వెనుకబడిన వర్గాల నాయకులకు ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఇస్తుందని, సామాజిక సమీకరణాలను చూపిస్తూ క్రమశిక్షణా రాహిత్యాన్ని సమర్థించుకోవడం సరికాదని స్పష్టం చేశారు. పార్టీ ప్రధాన పదవుల్లో వెనుకబడిన తరగతుల మహిళలకు ఇప్పటికే తగిన గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో కూడా వారికి అగ్రతాంబూలం అందిస్తామని చెప్పారు.

?ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై కొందరు చేస్తున్న ఆరోపణలను టీపీసీసీ చీఫ్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రికి, తనకు

2

# రైతు వేదికలకు తాళాలు.. ప్రైవేట్ వ్యక్తులతో పంటల సర్వేలు!

- లక్షల నిధులతో నిర్మించినా నెరవేరని ప్రభుత్వ లక్ష్యం
- క్షేత్రస్థాయికి వెళ్లని వ్యవసాయ అధికారులు.. రైతులకు కరవైన సలహాలు
- ప్రైవేట్ యువకులకు బాధ్యతలు అప్పగించి చేతులు దులుపుకుంటున్న ఏఈఓలు
- ఆన్‌లైన్ నమోదులో తప్పులు దొర్లితే పథకాలు దూరమవుతాయాని రైతుల ఆందోళన
- యూరియా సరఫరాలోనూ పర్యవేక్షణ లోపం.. రోడ్డెక్కుతున్న రైతాంగం

నిర్మల్ సెప్టెంబర్ తెలంగాణ వెన్నెల వాక్కు

రైతు సంక్షేమమే ధ్యేయంగా, వ్యవసాయాన్ని పండుగ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన (ఉత్కృష్ట) మిక్కిలి శ్రేష్ఠమైన / కార్యక్రమాలు క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల నిర్వీర్యమవుతున్నాయి. సాగు పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి, రైతులకు వేగవంతమైన సేవలు అందించడానికి నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉమ్మడి మండలాల ప్రాతిపదికన ప్రతి మండలానికి 6 నుంచి 7 రైతు వేదిక భవనాలను ప్రభుత్వం నిర్మించింది. ప్రతి క్లస్టర్ పరిధిలో నాలుగైదు వేల ఎకరాల విస్తీర్ణానికి ఒక వ్యవసాయ విస్తీర్ణాధికారి (ఉాజుూ)ని నియమించి, ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించింది. గతంలో కార్యాలయాలు లేక, సరైన సౌకర్యాలు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారనే ఉద్దేశంతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి అధునాతన భవనాలను అందుబాటులోకి తెచ్చింది. కానీ భవనాలు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా అధికారుల తీరులో మాత్రం ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం.

మండలాల్లోని మెజారిటీ రైతు వేదికలు నిత్యం తాళాలు వేసే దర్శనమిస్తున్నాయి. అధికారులు ఏ సమయంలో రైతు వేదికలకు వస్తున్నారో, ఎప్పుడు వెళ్లిపోతున్నారో ఎవరికీ తెలియని దుస్థితి నెలకొంది. చుట్టపు చూపుగా వచ్చి పట్టికల్లో సంతకాలు చేసి వెళ్లడమే తప్ప, రైతు వేదికల్లో కూర్చుని రైతు సమస్యలు తెలుసుకోవడం కానీ, పంట మార్పిడి విధానాలపై అవగాహన కల్పించడం కానీ చేయడం లేదని జిల్లా రైతాంగం తీవ్రంగా విమర్శిస్తోంది. పొలాల్లో పంటలకు చీడపీడలు ఆశిస్తే ఏఈఓలు క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించిన దాఖలాలు కరువయ్యాయని రైతులు వాపోతున్నారు.

**బాధ్యతారాహిత్యం... ప్రైవేట్ యువకులతో సర్వేల నిర్వహణ!**



ప్రస్తుతం వానాకాలం పంటల నమోదు ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా సాగుతోంది. వ్యవసాయ శాఖ అధికారులు స్వయంగా ప్రతి రైతు పొలానికి వెళ్లి, పంట రకం, సర్వే నంబర్, విస్తీర్ణాన్ని పక్కాగా పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ నిర్మల్ జిల్లాలోని పలు మండలాల్లో ఏఈఓలు తమ బాధ్యతల నుంచి తప్పుకుని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రైవేట్ యువకులకు కొంత మొత్తం ఇస్తూ వారి ద్వారా సర్వేలు చేయిస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది.

వ్యవసాయంపై ప్రాథమిక అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం లేని ప్రైవేట్ వ్యక్తులు సర్వేలు చేస్తుండటంతో భూముల వివరాలు, పంట విస్తీర్ణ నమోదులో తీవ్ర తప్పులు దొర్లే ప్రమాదం ఉంది. నమోదు ప్రక్రియలో లోపాలు జరిగితే భవిష్యత్తులో ప్రభుత్వ ఇచ్చే పంట నష్టపరిహారం, రైతు భరోసా, మద్దతు ధర మరియు ఇతర సంక్షేమ పథకాలు తమకు అందకుండా పోతాయని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల బద్ధకం వల్ల తాము శాశ్వతంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.

**ఎరువుల కొరతతో రోడ్డెక్కుతున్న రైతన్నలు**

మరోవైపు సాగు కాలంలో రైతులకు అత్యంత కీలకమైన యూరియా, ఇతర ఎరువుల పంపిణీలోనూ వ్యవసాయ శాఖ అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. క్లస్టర్ల వారీగా పంటల అవసరాలను అంచనా వేసి ఎరువుల సరఫరాను పర్యవేక్షించాల్సి ఉండగా, ఆ దిశగా చర్యలు లేకపోవడంతో జిల్లాలో యూరియా కొరత తీవ్రమవుతోంది. దీంతో ఎరువుల కోసం రైతులు గంటల తరబడి సమ్మేళన కేంద్రాల ముందు నిలబడాల్సి వస్తోంది. సహనం నశించిన రైతన్నలు ఇటీవల పలు కేంద్రాల్లో ప్రధాన రహదారులపై బైఠాయించి ధర్నాలు నిర్వహించే వరకు పరిస్థితి దాటింది. కోట్ల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటైన రైతు వేదికలు ఉపయోగపడకుండా పోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంపై రైతాంగం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ప్రైవేట్ వ్యక్తులతో సర్వేలు చేయిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులు నిత్యం రైతు వేదికల్లో అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేయాలని నిర్మల్ జిల్లా రైతులు డిమాండ్ చేస్తున్నారు

# దేవుడిని చూడటానికే వచ్చి..

# కళ్లెందుకు మూస్తాం?

గుడి గర్భగుడి ముందు గంట మోగుతుంది. హారతి వెలుగు దైవమూర్తిపై పడుతుంది. చుట్టూ భక్తుల సందడి ఉంటుంది. దేవుడిని దర్శించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరూ ఆ క్షణం కోసం ఎదురుచూస్తుంటారు. తలుపులు తెరుచుకున్న వెంటనే దైవమూర్తిని చూస్తారు. కానీ ఆశ్చర్యంగా అదే సమయంలో చాలామంది కళ్లు మూసుకుంటారు. దేవుడిని చూడటానికే గుడికి వచ్చి.. కళ్లెందుకు మూస్తారు? ఇందులో కేవలం అలవాటు మాత్రమే ఉందా? లేక మన పూర్వీకులు ఆచారంగా నేర్పిన దాని వెనుక లోతైన భావం ఉందా?

మన సంప్రదాయంలో ప్రతి ఆచారానికి ఒక అంతరార్థం ఉంటుంది. దేవుడి ముందు కళ్లుమూసుకోవడం కూడా అలాంటి ఆచారమే. బయట ప్రపంచాన్ని చూస్తున్న కళ్లు కాసేపు మూసుకున్నప్పుడు మనసు మాత్రం లోపలికి తిరుగుతుంది. రోజంతా మన దృష్టి చుట్టూ ఉన్న మనుషులు, పనులు, సమస్యలు, ఆలోచనలపైనే ఉంటుంది. కానీ దేవుడి సన్నిధిలో కళ్లుమూసుకున్న ఆ కొన్ని క్షణాలు మనసుకు బయట ప్రపంచం నుంచి విరామం లభిస్తుంది. దేవుడిని కళ్లతో చూడటం దర్శనం అయితే.. మనసుతో అనుభూతి చెందడం ఆధ్యాత్మిక దర్శనం. అందుకే దైవమూర్తిని చూసిన వెంటనే చాలామంది కళ్లు మూసుకుని చేతులు జోడిస్తారు. ఆ క్షణంలో వారు బయట ఉన్న ప్రపంచాన్ని మరిచి, తమలో ఉన్న భావాలను దేవుడి ముందు ఉంచుతారు. ఎవరికీ చెప్పలేని బాధను చెబుతారు. ఎవరికీ చెప్పలేని కోరికను కోరుకుంటారు. చేసిన తప్పుకు క్షమాపణ కోరుతారు. రాబోయే రోజులు మంచిగా ఉండాలని ప్రార్థిస్తారు.

చాలాసార్లు మనం దేవుడి దగ్గరకు వెళ్లినప్పుడు కోరికల జాబితాతో వెళ్తాం. పిల్లల చదువు బాగుండాలి, కుటుంబం ఆరోగ్యంగా ఉండాలి, ఉద్యోగం రావాలి, వ్యాపారం అభివృద్ధి చెందాలి, అప్పులు తీరాలి, కష్టాలు తొలగిపోవాలి అని కోరుకుంటాం. ఇవన్నీ సహజమే. కానీ దేవుడి ముందు కళ్లుమూసుకున్న ఆ క్షణంలో ఒక్కసారి మన జీవితాన్ని మనమే పరిశీలించుకుంటే.. మనకు ఉన్న ఎన్నో వరాలు కూడా గుర్తుకు వస్తాయి.

నిన్నటి వరకు మనతో ఉన్నవాళ్లు ఈరోజు మన పక్కన లేకపోవచ్చు. ఒకప్పుడు ఆరోగ్యంగా ఉన్న మనిషికి ఈరోజు ఆరోగ్యం అవసరం కావచ్చు. చిన్నప్పుడు మన చేయి పట్టుకుని నడిపించిన తల్లిదండ్రులకు ఇప్పుడు మన చేయి అవసరం కావచ్చు. మనం పట్టించుకోని చిన్న చిన్న విషయాల విలువ కాలం గడిచిన తర్వాత తెలుస్తుంది. అందుకే దేవుడి ముందు కళ్లుమూసుకోవడం ఒక చిన్న ఆత్మపరిశీలనగా మారాలి.

గుడిలో కొద్దిసేపు కళ్లుమూసుకుంటే బయట ఉన్న శబ్దం పూర్తిగా ఆగిపోదు. గంటలు మోగుతూనే ఉంటాయి. మంత్రోచ్చారణ వినిపిస్తూనే ఉంటుంది. భక్తుల రాకపోకలు కొనసాగుతూనే ఉంటాయి. కానీ మనసు మాత్రం వాటి మధ్యలో కొంత ప్రశాంతతను వెతుక్కుంటుంది. అదే ప్రార్థనలోని అసలు బలం.

మన పెద్దలు దేవాలయానికి వెళ్లినప్పుడు తొందరగా దర్శనం చేసుకుని బయటకు వచ్చేవారు కాదు. దైవమూర్తిని దర్శించిన తర్వాత కాసేపు అక్కడే నిలబడి, కళ్లు మూసుకుని ప్రార్థించేవారు. అది దేవుడికి ఎక్కువ సమయం ఇవ్వడం కోసం మాత్రమే కాదు. తమ మనసుకు కొంత సమయం ఇవ్వడం కోసం కూడా.

మనిషి ఇతరుల గురించి ఆలోచించడానికి రోజులో ఎన్నో గంటలు కేటాయిస్తాడు. కానీ తన గురించి తాను ఆలోచించడానికి మాత్రం కొన్ని నిమిషాలు కూడా కేటాయించడు. దేవాలయం ఆ అవకాశాన్ని ఇస్తుంది. దైవదర్శనం మనల్ని మనలోకి చూసేలా చేస్తుంది.

అందుకే దేవుడి ముందు కళ్లు మూసుకున్నప్పుడు కేవలం "నాకు ఇది కావాలి.. అది కావాలి" అని అడగడం కంటే, "నాకు ఉన్నదాని విలువ తెలుసుకునే బుద్ధిని ఇవ్వు. తప్పు చేస్తే తెలుసుకునే మనసు ఇవ్వు. కష్టాల్లో ధైర్యం ఇవ్వు. ఇతరులకు ఉపయోగపడే జీవితాన్ని ఇవ్వు" అని కోరితే ఆ ప్రార్థనకు మరింత అర్థం వస్తుంది.

దేవుడి ముందు వెలిగే దీపం మనకు బయట వెలుగును చూపిస్తుంది. కళ్లు మూసుకుని చేసే ప్రార్థన మనలోని చీకటిని తొలగించే ప్రయత్నం చేస్తుంది. బయట దేవుడి రూపం కనిపిస్తుంది. కళ్లు మూస్తే మన జీవితపు నిజమైన రూపం కనిపించడం మొదలవుతుంది.

అందుకే ఇకపై గుడిలో దైవమూర్తిని దర్శించినప్పుడు కళ్లుమూసుకుంటే.. అది కేవలం అలవాటుగా కాకుండా ఒక అర్థవంతమైన క్షణంగా మార్చుకుందాం. కొన్ని క్షణాలు మనసును నిశ్శబ్దం చేసుకుందాం. మనకు ఉన్నదాన్ని గుర్తు చేసుకుందాం. మన వల్ల ఎవరైనా బాధపడ్డారా అని ఆలోచిద్దాం. మనకు తోడుగా ఉన్నవారిని గుర్తు చేసుకుందాం. ఆ తర్వాత దేవుడిని ఒక కోరిక అడుగుదాం.

ఎందుకంటే దేవుడిని చూడటానికి కళ్లు తెరవాలి. కానీ దేవుడి సందేశాన్ని అర్థం చేసుకోవడానికి కొన్నిసార్లు కళ్లు మూసుకోవాలి.



సీనియర్ జర్నలిస్ట్
యోగేష్ కుమార్

# వరీకరణ ఉచులో సక్షేమ!

## కాగితపు సరిహదుల నడుమ నలిగిపోతున పేదరిక!

అభివది, సక్షేమ అటూ వేదికలపై ఉపనాసాలు దచికొటే పాలకులు, క్షేతసాయి వాసవాలను గురిచడలో ఎతటి గుడివైఖరిని అవలబిసునారో చెపడానికి మన దేశలోని 'పటణ-గామీణ' వరీకరణ విధానమే ఒక నిలువెతు నిదరన.

వరమాన ఆరికవేత టి.సి.ఎ. అనత్ విశేషిచినటు, నేటి పటణీకరణ వేగానికి, పభుతాల పాతకాలపు ఆలోచనా విధానానికి అసలు పొతన కుదరడ లేదు. డెబై మూడవ, డెబై నాలుగవ రాజాగ సవరణల దారా తెచిన పచాయతీలు, పటణ సానిక ససలు అనే 'రెడు అచెల' పరిపాలనా వవసలో మూడో వరానికి చోటే లేకుడా పోయిది. పభుత పతేకగా నోటిఫై చేసే తప, ఏ పాతమైనా డిఫాల్‌గా 'గామీణ' పాతగానే మిగిలిపోవాలిన దౌరాగ మన దేశలో దాపురిచిది. ఈ గుడి వరీకరణ ఆధారగా రూపుదిదుకుటున పాలనా విధానాలు, క్షేతసాయిలో లక్షలాది మది పేదల పొట కొడుతునాయి.

మన దేశలో జనాభా లెకల శాఖ ఒక నిరిష గణాక పరీక్ష దారా 'సెనస్ టౌనను' గురిసోది. కనీస ఐదు వేల మది జనాభా, చదరపు కిలోమీటరుకు నాలుగు వదల మది జనాభా సాదత, మరియు డెబై ఐదు శాతానికి పైగా పురుషులు వవసాయేతర పనులో ఉన పాతాలను సెనస్ టౌనుగా పిలుసారు. కానీ, ఇకడ విచితమేమిటటే --- ఇవి కాగితాలపై పటణాలుగా నమోదైనా, పరిపాలనలో మాత గామాలుగానే పరిగణిచబడతాయి. పరిశోధకులు వెలడిచినటు, ఈ పాతాలో నివసిచే పజలు ఇపటికీ పచాయతీ పాలనలోనే నలిగిపోతునారు. ఎకువ పనులు పడతాయనే భయతో నివాసితులు, అధికారాని కోలోతామనే అహకారతో పచాయతీలు, గామీణ భూమి నిబధనలనే కోరుకునే బిలరు, మరియు రాజకీయ సారతో రాష పభుతాలు ఈ పాతాలను అధికారిక పటణాలుగా మారకుడా వాయిదా వేసూ కాలయాపన చేసునాయి. ఈ జాపానికి అసలు కారణ పభుతాల నిషియాపర, వవసాగత లోపాలే తప పజల సార ఎతమాత కాదని నిపుణులు సష చేసునారు.

ఐకరాజసమితికి చెదిన నివేదికలు కూడా మన వవసలోని లోపాలను కళకు కడుతునాయి. భారతీయ వవస కేవల గామ, పటణ అనే రెడు కళతోనే చూసుటే, అతరాతీయ పమాణాలు మాత పతి పాతాని ఒక నిరతర శేణిగా వరీకరిసునాయి. దీని పకార చూసే, భారతదేశలో అధికారిక లెకల కటే చాలా ఎకువ భాగ ఇపటికే పటణీకరణ చెదిది. కానీ, మన అధికారులు మాత పాత కాలపు కసాయి పమాణాలకే కటుబడి ఉటూ "దాగి ఉన పటణీకరణను" తొకేసునారు. రాబోయే జనాభా లెకలో పటణ జనాభా ఒకసారిగా పెరిగినటు కనిపిసే, అది కొతగా వచిన అభివది ఎతమాత కాదు; ఇనాళూ పభుతాలు కళు మూసుకోవడ వల దాచిపెటిన నిజ మాతమే బయటపడట అనే విషయాని గహిచాలి.

అనిటికటే దారుణమైన విషయమేమిటటే --- మన సక్షేమ పథకాల నిరాణ ఈ మారుతున వాసవాలకు అనుగుణగా రూపుదిదుకోలేదు. గామీణాభివది, పటణాభివది అని రెడు మతిత శాఖలుగా విభజిచి, సక్షేమాని నిలువునా చీలేశారు. ఒక గామ రూపురేఖలు మారి, 'నగర పచాయతీ'గా అధికారిక హోదా రాగానే, మరుక్షణమే అకడి పజలకు ఉపాధి హామీ వటి గామీణ పథకాల అరతను నిరాక్షిణగా రదు చేసునారు. కానీ, ఆ కొత పటణ హోదా వల లభిచాలిన మౌలిక వసతులు, ఉపాధి భదత మాత ఏళ తరబడి కాగితాలకే పరిమితమవుతునాయి.

ఒక హైవేనో, పారిశామిక కారిడారో రావడ వల ఒక పాత భౌగోళిక రూపురేఖలు మారవచు. కానీ, అకడ ఉడే దినసరి కూలీ, అటడుగు వరాలు ఒకరాతిలోనే కోటీశరులు అయిపోరు. ఊరి బోరు మారినత మాతాన పేదవాడి కడుపు నిడదు. చటపరమైన వరీకరణ మారగానే, వారికి అదాలిన కనీస సక్షేమాని లాకోవడ ఎతవరకు నాయమో పాలకులు సమాధాన చెపాలి. ఇది పేదరికపై పభుత చేసున బహిరగ దాడి కాకపోతే మరేమిటి?

ఇపటికైనా పభుతాలు తమ మొడి వైఖరిని వీడాలి. సక్షేమ అనేది నివసిచే పాతాని బటి కాకుడా, మనుషుల అవసరాలను బటి అదాలి. భారతదేశానికి పసుత అతత అతవసరగా కావాలిది సషమైన విధానపరమైన తోడాటు. ఒక పాత గామ నుడి పటణగా మారినపుడు, అకడి లబిదారులకు అదే సక్షేమ పథకాలను ఒకేసారి నిలిపివేయకుడా సషమైన పరివరన సమయాని ఇవడ అతత ఆవశక. అలాగే, పథకాల అరతను గామ లేదా పటణ అనే పరిపాలనా పరిమితుల ఆధారగా కాకుడా --- పేదరిక, ఆదాయ భదతలేమి, నిరుదోగ, మరియు నివాస రాహిత వటి నిజమైన మానవ అవసరాల ఆధారగా మాతమే నిరయిచాలి.

గామానికి, పటణానికి మధ గీత ఎకడ గీయాలనే కాగితపు లెకలో కాల వథా చేయడ ఇకనైనా ఆపాలి. ఒక పాత పరిపాలనా హోదా మారినపుడు అకడి సామాన పౌరుడి బతుకు ఏమవుతోదో ఆలోచిచని పరిపాలన వవస పూరిగా వర. ఇపటికే తీవరూప దాలిన పటణీకరణ వేగానికి అనుగుణగా మన సక్షేమ వవసను పునరిరిచకపోతే, పాలకులు ఇచే సక్షేమ నినాదాలు కేవల నిరాశాజనకమైన అబదాలుగా మిగిలిపోతాయి.



వెక గారి భూమయ
సీనియర్ జరలిస్ విశేషణ
9848559863

## అబ్దుల్లాపూర్‌లో భక్తులతో కిటకిటలాడుతున్న మోక్ష కర్ర గణపతి మండపం



లోకేశ్వరం, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు): లోకేశ్వరం మండల పరిధిలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన ప్రముఖ 'మోక్ష కర్ర గణపతి' దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. గత మూడేళ్లుగా పూర్తిగా సహజమైన కర్రతో తయారుచేసిన ఈ వినాయకుడిని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. మంగళవారం ఉత్సవాల్లో రెండో రోజు సందర్భంగా మన జిల్లా నుంచే కాకుండా నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. లోకేశ్వరం విద్యుత్ ఏఈ శివకుమార్ స్వామివారిని దర్శించుకుని పూజలు చేయగా, గ్రామ కమిటీ ఆయనను సత్కరించింది. భక్తులకు నిరంతర అన్నదానం, తాగునీరు వంటి సకల సౌకర్యాలను గ్రామ కమిటీ కల్పించింది.

## రాష్ట్ర ఏవో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నాగ శ్రీనివాస్ ఎన్నిక



నిర్మల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు): తెలంగాణ కాలేజియేట్ ఎడ్యుకేషన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ (ఏవో) అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏవో నాగ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. సుధాకర్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం, సిబ్బంది నాగ శ్రీనివాస్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రస్థాయి పదవికి నిర్మల్ కళాశాల అధికారి ఎన్నిక కావడం గర్వకారణమని ప్రిన్సిపాల్ కొనియాడారు. నాగ శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఐఎంఏ ఉపాధ్యక్షుడిగా డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఎన్నిక



నిర్మల్/ఖానాపూర్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నిర్మల్ శాఖ నూతన ఉపాధ్యక్షుడిగా ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఆదిలాబాద్ వైద్యాధికారిగా, ఉట్నూరు, ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్‌గా విశిష్ట సేవలందించిన ఆయన జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. అలాగే ఉత్తమ రంగస్థల కళాకారుడిగా, దర్శకుడిగా రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డులను సైతం సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఖానాపూర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వేణుగోపాలకృష్ణ ఐఎంఏ నిర్మల్ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల జిల్లా వైద్య రంగ ప్రముఖులు, కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ రెండేళ్ల పాలన



నిర్మల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు): టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నిర్మల్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు.ం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతమైందన్నారు. ఆయన అంకితభావంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో బొల్లోజు నరసయ్య, వడ్నాల రాజేశ్వర్, మాజీ ఫ్లోర్ లీడర్ అయ్యన్నగారి పోశెట్టి, ఫజల్ హాష్మి పాల్గొన్నారు.

## నిర్మల్ మున్సిపాలిటీ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
నిర్మల్ పురపాలక సంఘ పరిధిలోని వార్డు నంబర్ 10 మరియు 36లలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు మంగళవారం నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు, సరుకులు సకాలంలో పొందేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను అమలు చేస్తోందన్నారు. సంక్షేమ పథకాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు గోపు గోపి, ఎస్పీ రాజు, మాజీ కౌన్సిలర్లు ఎలుగు సుధాకర్, శ్రీధర్, రేషన్ డీలర్లు అభిలాష్, రాజు, సంపత్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో విద్యార్థులు సామాజిక చైతన్యం పెంచుకోవాలి



నిర్మల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని జుమ్మేరాత్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన రక్తతర్పణాలను, అమరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నాడు విద్యార్థులు సైతం ఉద్యమంలో ముందున్నారని గుర్తుచేశారు. ఆనాటి పోరాట స్ఫూర్తితో నేటి తరం విద్యార్థులు సామాజిక సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు సన్నిహిత్, నిఖిల్, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రబింద్ర పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు




ముధోల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దివస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హిందీ కవితలు, వ్యాసరచన, ప్రసంగాలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడంతో పాటు హిందీ గేయాలాపన కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ దేశ సమగ్రతకు, విభిన్న సంస్కృతులను అనుసంధానించడానికి హిందీ భాష ఎంతో కీలకమైనదని తెలిపారు. విద్యార్థులు జాతీయ భాష అయిన హిందీపై పట్టు సాధించి భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు మురళి, సాహెబ్‌రావు, దీపాలి, పద్మ, మనీషా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ముధోల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ముధోల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ రేషన్ దుకాణంలో మంగళవారం లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ శ్రావణి గంగశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన నిరుపేదలకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరాలనే ఉద్దేశంతో డిజిటల్ కార్డులను అందిస్తున్నట్లు చెప్పారు. రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ మరింత సులభతరం కావడానికి ఈ విధానం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రేషన్ డీలర్, మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఇందిరానగర్ కూడలిలో 8వ సారి సంకల్ప్ సొసైటీ గణపతి ప్రతిష్టాపన



నిర్మల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
నిర్మల్ పట్టణంలోని స్థానిక గాంధీ కూరగాయల మార్కెట్ సమీపంలో గల ఇందిరానగర్ కూడలి వద్ద శ్రీ సంకల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వరుసగా 8వ సారి విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్టించారు. బాగుల్వాడలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వ విద్యార్థులు (2000–2001 పదో తరగతి బ్యాచ్) కలిసి ఏర్పాటు చేసిన ఈ మండపం వద్ద వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ తొలి పూజలు జరిగాయి. నవరాత్రుల సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు.

## ముధోల్ గురుకుల విద్యార్థి అఖిలేష్‌కు స్వర్ణం



ముధోల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆల్‌ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా ఛాంపియన్‌షిప్ పోటీల్లో ముధోల్ గురుకుల పాఠశాల 5వ తరగతి విద్యార్థి జి. అఖిలేష్ అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి దాదాపు 900 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో, 10––12 సంవత్సరాల వయో విభాగంలో అఖిలేష్ ప్రథమ స్థానంలో నిలిచి పసిడి పతకం సాధించాడు. ఈ విజయంతో అక్టోబర్ 3 నుండి 5వ తేదీ వరకు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి యోగా పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు అర్హత సాధించాడు. జాతీయ స్థాయికి ఎంపికైన అఖిలేష్‌ను మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సురేష్, యోగా గురువు సాయినాథ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## దోపిడీ కేసులో ఇద్దరు నిందితులకు ఐదేళ్ల జైలు శిక్ష:

నిర్మల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ముధోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో నమోదైన దోపిడీ కేసులో నిందితులైన ఇద్దరికి నిర్మల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి న్యాయస్థానం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 300 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. పోలీసుల కథనం ప్రకారం.. 2017 సెప్టెంబర్ 27న అర్ధరాత్రి వేళ రామాయంపేట నుంచి ఔరంగాబాద్ వైపు ఈచర్ వాహనంలో వెళు_న్న మహ్మద్ అజీజ్ వాహనాన్ని సరస్వతీనగర్ సమీపంలో స్కార్పియోలో వచ్చిన దుండగులు అడ్డగించి దాడి చేశారు. రూ. 24,000 నగదు, రూ. 13,000 విలువైన సెల్‌ఫోన్ దోచుకెళ్లారు. కేసు నమోదు చేసిన ముధోల్ పోలీసులు పక్కా ఆధారాలు సేకరించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన మొహమ్మద్ ఇమ్రాన్ ఖురేషి (22), నిజామాబాద్‌కు చెందిన అన్వర్ ఖాన్ (24)లకు కోర్టు శిక్ష ఖరారు చేసింది. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారి ఎస్సై కె. రమేష్, కోర్టు కానిస్టేబుళ్లు ప్రభాకర్, మహేందర్ సింగ్‌లను జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

## బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో ఘనంగా ఇంజనీర్స్ దినోత్సవం




బాసర, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వయ్య జయంతిని పురస్కరించుకుని బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ విశ్వవిద్యాలయంలో ఇంజనీర్స్ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. సాంకేతిక నైపుణ్యంతో పాటు సామాజిక బాధ్యత, అంతర్జాతీయ పోటీతత్వం కలిగిన ఇంజనీర్లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఇ. మురళీ దర్శన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య విద్యార్థుల్లో సరికొత్త ఆవిష్కరణలు, సవాళ్లను ఎదుర్కొనే నాయకత్వ లక్షణాలను పెంపొందించాలన్నారు. తరగతి గది విజ్ఞానాన్ని క్షేత్రస్థాయి పరిశోధనలుగా మార్చి దేశ నిర్మాణానికి ఇంజనీర్లు పునరంకితం కావాలని అసోసియేట్ డీన్లు శేఖర్ శీలమ్, డాక్టర్ కె. మహేష్, డాక్టర్ ఎస్. విఠల్ సూచించారు. "నేర్చుకోండి, ఆవిష్కరించండి, మార్పు తీసుకురండి" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో ఎస్పీ జానకి షర్మిల శాంతిభద్రతల సమావేశం



నిర్మల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
నిర్మల్ జిల్లాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో, మత సామరస్యంతో నిర్వహించుకునేందుకు ముస్లిం మత పెద్దలతో జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిర్మల్ జిల్లాలో దశాబ్దాలుగా కొనసాగుతున్న గంగా–జమునా తెహజీబ్ సంస్కృతి, పరస్పర సోదరభావాన్ని ఎల్లప్పుడూ కాపాడుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా తగిన ఏర్పాట్లు, పోలీసు బందోబస్తుపై మత పెద్దలు తెలిపిన సూచనలను ఎస్పీ స్వీకరించి పోలీసు శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, పట్టణ సీఐలు కృష్ణ, ప్రవీణ్, సమ్మయ్య, మత పెద్దలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు:



నిర్మల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
గణేష్ ఉత్సవాల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు సైబర్ విభాగం ద్వారా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ తదితర సామాజిక మాధ్యమాలపై 24 గంటల ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, ఇతరుల మనోభావాలను కించపరిచేలా వచ్చే వదంతులను, ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని స్పష్టం చేశారు. ఏదైనా అభ్యంతరకర సమాచారం కనిపిస్తే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను, యువతను కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత



బాసర, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
బాసర మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మంగళవారం అధికారిక ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు వీటిని అందజేయగా, ఒక్క ఓని గ్రామానికే ఏకంగా 17 నూతన గృహాలు మంజూరయ్యాయి. తమ గ్రామానికి 17 ఇళ్లు కేటాయించడంపై గ్రామ సర్పంచ్ జగదీష్ పటేల్, లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన నిరుపేదలు సొంతింటి నిర్మాణాలను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఇంకా అర్హత ఉండి ఇళ్లు రాని పేదలు ఉంటే పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

## బాసరలో పోలీసుల ఆకస్మిక స్పెషల్ డ్రైవ్: విస్తృత తనిఖీలు

బాసర, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
బాసర పుణ్యక్షేత్రం పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా ఏఎస్పీ సాయికిరణ్ ఆదేశాల మేరకు పోలీసులు మంగళవారం సాయంత్రం ముమ్మర స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బాసర రైల్వే స్టేషన్, బస్టాండ్, జ్ఞాన సరస్వతి ఆలయ పరిసరాలు మరియు మహారాష్ట్రకు వెళ్లే అంతర్రాష్ట్ర ప్రధాన రహదారులపై వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తుల వివరాలు ఆరా తీశారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో భక్తులు, ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు.



# నిర్మల్ కొయ్య బొమ్మల కళా సంరక్షణకు ప్రత్యేక చర్యలు

## పొనికి చెట్ల పెంపకానికి ప్రోత్సాహం.. గోదావరి పుష్కరాల్లో విక్రయాలకు ప్రత్యేక స్టాళ్లు



నిర్మల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):విశ్వవ్యాప్తంగా నిర్మల్ జిల్లాకు విశేష గుర్తింపు తెచ్చిన చారిత్రక నిర్మల్ కొయ్య బొమ్మల కళను పరిరక్షించి, కళాకారులకు ప్రభుత్వపరంగా అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని కొయ్య బొమ్మల తయారీ ప్రాంగణాన్ని కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొయ్య బొమ్మల తయారీ విధానం, మార్కెటింగ్ సౌకర్యాలు, కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు బొమ్మల తయారీకి కీలకమైన పొనికి కర్ర లభ్యతపై నిర్వాహకులతో సుదీర్ఘంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిర్మల్ కొయ్య బొమ్మలకు దేశ విదేశాల్లో అద్భుతమైన ఆదరణ ఉందని, తరతరాలుగా వస్తున్న ఈ అరుదైన వారసత్వ కళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బొమ్మల తయారీకి అవసరమైన పొనికి చెట్ల పెంపకాన్ని అటవీ, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని హామీ ఇచ్చారు. రానున్న గోదావరి పుష్కరాలను కొయ్య బొమ్మల విస్తృత మార్కెటింగ్‌కు గొప్ప వేదికగా మలుచుకోవాలని సూచించారు. పుష్కరాల వేళ బాసరలో కొయ్య బొమ్మల ప్రదర్శన, విక్రయాల కోసం ప్రత్యేక స్టాళ్లను కేటాయించి కళాకారులకు ఉపాధి మెరుగుపరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీవైఎస్వో శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహశీల్దార్ రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్యాబోధన అందించాలి

## ముధోల్ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ.. బోర్డుపై విద్యార్థులతో లెక్కలు చేయించిన కలెక్టర్



ముధోల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
విద్యార్థినులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ముధోల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి నిత్యం పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతిరోజూ నిర్ణీత మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వసతి విషయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి సిలబస్ పురోగతి, వసతులపై ఆరా తీశారు. అనంతరం బ్లాక్‌బోర్డుపై స్వయంగా లెక్కలు రాసి విద్యార్థినులతో చేయించారు. వేగంగా సరైన సమాధానాలు రాసిన విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించి పెన్నులను బహుమతిగా అందజేశారు. బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని, సందేహాలుంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం నిర్మాణం చివరి దశకు చేరిన నూతన భవనాన్ని పరిశీలించి త్వరితగతిన వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో భోజన్న, తహశీల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్-కౌట్ల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలి

## అరకొర పనులతో 600 గృహాలు నిరుపయోగం.. కలెక్టరేట్ ముట్టడిస్తామని సయ్యద్ హైదర్ హెచ్చరిక



నిర్మల్ రూరల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
నిర్మల్ మండల పరిధిలోని సిద్ధాపూర్-కౌట్ల (కె) గ్రామాల సరిహద్దులో రూ. 31.80 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాన్ని తక్షణమే అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పార్టీ ప్రతినిధి బృందంతో కలిసి గృహ సముదాయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాదాపు 25 బ్లాకుల్లో 600 పేద కుటుంబాలకు ఇళ్లు అందించాల్సి ఉండగా, చిన్నపాటి పనులు మిగిలిపోయాయనే నెపంతో ఏళ్ల తరబడి పంపిణీ చేయకుండా వదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు. కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, విద్యుత్ వసతులను వెంటనే పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. పేదల సొంతింటి కలను కాలరాస్తే సహించేది లేదని, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఇళ్లను కేటాయించకపోతే లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో ఆప్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. వినోద్ కుమార్, కోశాధికారి అబ్దుల్ సాధిక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక విగ్రహాల పంపిణీ



ముధోల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ముధోల్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద గ్రామ సర్పంచ్ షబానా బేగం ఎజాజోద్దీన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంట్లోనూ బొజ్జ గణపయ్యను ప్రతిష్టించి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించుకోవాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనతో పాటు ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు. విఘ్నాధిపతిని భక్తిశ్రద్ధలతో కొలిచి గ్రామస్తులంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని, నిమజ్జనం సమయంలో నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, స్థానిక యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# ముధోల్ మండలంలో రూ. 4.80 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ముధోల్/భైంసా, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
తీవ్ర అనారోగ్య సమస్యలతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ముధోల్ మండలానికి చెందిన పేద బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంగళవారం భైంసాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణరావు పటేల్ లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. బోరేగాంకు చెందిన పోసానికి రూ. 33,500, అష్టకు చెందిన నాగభూషణ్‌కు రూ. 39,000, విట్టోలికి చెందిన నాగారానికి రూ. 10,000, ఏడ్‌బిడ్ తండాకు చెందిన పార్వతీబాయికి రూ. 21,000, తరోడాకు చెందిన మహబూబ్ ఖాన్‌కు రూ. 60,000, ముధోల్‌కు చెందిన జావిద్‌కు రూ. 35,500, కారేగాంకు చెందిన ఈశ్వర్‌భాయ్‌కి రూ. 47,500 చెక్కులను అందజేశారు. అలాగే ఏడ్‌బిడ్ మాజీ సర్పంచ్ విఠల్‌రెడ్డికి గతంలో రూ. 5 లక్షల ఎల్‌వోసీ అందగా, తాజాగా మరో రూ. 2.50 లక్షల ఎల్‌వోసీని అందజేశారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తోందని నారాయణరావు పటేల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్‌నాథ్, రావుల రంగారెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, అజీజ్ జమీల్, పోతారెడ్డి పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత అష్ట గ్రామమే లక్ష్యం: సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్



ముధోల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా అష్ట గ్రామాన్ని సంపూర్ణ ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే పంచాయతీ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ స్పష్టం చేశారు. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండపాల వద్ద నిర్వహించే అన్నదానాల్లో ప్లాస్టిక్ విస్తళ్లు, థర్మాకోల్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులను పూర్తిగా నిషేధించి స్టీల్ పాత్రలనే వినియోగించాలని నిర్ణయించారు. ఈ పర్యావరణహిత కార్యక్రమానికి మద్దతుగా ఎస్ఆర్ఆర్ దయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ అజయ్‌రెడ్డి ఆర్థిక సహకారంతో సమకూర్చిన 800 స్టీల్ ప్లేట్లు, 150 స్టీల్ గ్లాసులను గ్రామస్తులకు అందజేశారు. సహాయం అందించిన దాతలకు, సహకరించిన ఆర్మూర్ సంతోష్ రెడ్డికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామం కోసం మండపాల నిర్వాహకులు, యువత ఐక్యంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావిత్రి కోటయ్య, వీడీసీ పెద్దలు కనకపురం ముత్యం, మెరుగు అజయ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సూర్గుల పోశెట్టి యువకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌తో కాంగ్రెస్ సీనియర్ నేత లతీఫ్ భేటీ



ఖానాపూర్/ముధోల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్‌ను మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పరిశీలకులు, సీనియర్ నాయకులు ఎం.ఏ. లతీఫ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. బొజ్జు పటేల్ సారథ్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోందని లతీఫ్ కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తూ పార్టీ అభ్యున్నతికి శ్రమించిన సీనియర్ నాయకులను గుర్తించి మార్కెట్ కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తల సంక్షేమానికి పార్టీ ఎల్లవేళలా ప్రాధాన్యతనిస్తుందని బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. నియోజకవర్గాల్లో పార్టీని మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు సమన్వయంతో కృషి చేస్తామని లతీఫ్ తెలిపారు.

# 18న ఇందిరా పార్క్ వద్ద ఆదివాసీల ఆత్మఘోష మహాధర్నా: తుడుందెబ్బ



మావల/నిర్మల్, సెప్టెంబర్ 15 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ఆదివాసీల న్యాయమైన హక్కులు, చట్టబద్ధమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 18వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన 'ఆదివాసీల ఆత్మఘోష మహాధర్నా'ను జయప్రదం చేయాలని తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు. మావల మండల పరిధిలోని కొమురం భీమ్ కాలనీలో తుడుందెబ్బ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి అర్కా శేషారావు, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోడం రేణుక మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలను పాలకులు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. అటవీ హక్కుల పరిరక్షణ, పోడు భూముల సమస్యలు, జీవో 3 పునరుద్ధరణ కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీలు, ప్రజాస్వామికవాదులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఉయిక ఇందిర, ఆత్రం గణపతి, వెడ్మ ముకుందరావు, అనసూయ, గోవిందరావు పాల్గొన్నారు.

OWNED AND EDITED BY VENKAGARI BHUMIAIAH, H. NO. 1-2, NEW LOLAM VILLAGE, DILWALPUR MANDAL, NIRMAL, TELANGANA-504306, PUBLISHED BY YOGESH KUMAR D, H. NO. 3-167, DILAWARPUR VILLAGE & MANDAL, NIRMAL, TELANGANA-504306, PRINTER MOHAMMAD ABDUL RAHEMAN PRINTED AT MMI PRINTING PRESS 1-227/A, HIGHWAY ROAD, KONDAPALLE REBBANA, KONARAM BHEEM, ASIFABAD, MANCHERIAL, TELANGANA-504292, PUBLISHED AT H. NO. 1-2, NEW LOLAM VILLAGE, DILAWARPUR MANDAL, NIRMAL, TELANGANA-504306, EDITOR: BDT VENKAGARI BHUMIAIAH, PRGI REGISTRATION NUMBER